మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలన్నదే..


# సీఎం కేసీఆర్ లక్ష్యం..!



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంతులు నిరంజన్ రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, గంగుల కమాలకర్, మల్లారెడ్డి

- అందరు సమన్వయంతో పని చేస్తేనే తెలంగాణ అభివృద్ధి..
- హైదరాబాద్ విద్యార్థులు వనపర్తి వైపు చూస్తున్నారు..
- రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి..
- దేశంలో 1,030 గురుకులాలు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..
- తెలంగాణలో కోటి రెండు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..
- దేశంలోనే తొలి మహిళా అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల వనపర్తి లో ఏర్పాటు..
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్..

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ లో చదివిన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడి ఉన్నత స్థాయిలో స్థిర పడాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని అందుకే తెలంగాణలో ఉన్నత స్థాయి విద్యా అవకాశాలను కల్పించి కేజీ టు పీజీ విద్యను అమలు చేస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర కార్మిక, ఉపాధిశాఖ మంత్రి సి.మల్లారెడ్డి తో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలో జెఎన్‌టియు ఇంజనీరింగ్, పీజీ కళాశాల, ఐటీఐ కళాశాల నూతన భవన ప్రారంభం, జెఎన్‌టీయు ఇంజనీరింగ్ విద్యార్థుల వసతి గృహానికి శంకుస్థాపన, పెద్దగూడెం క్రాస్ రోడ్డు దగ్గర బీసీ బాలికల రెసిడెన్షియల్, అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలలను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా పెద్దగూడెం క్రాస్ రోడ్డు దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభ సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని హెలికాప్టర్ నుండి చూస్తే వనపర్తి శివారు ప్రాంతాలు పచ్చని పంటలతో కనిపిస్తున్నాయని ఆమె అన్నారు. వనపర్తి ప్రజలు ఎంతో అదృష్టవంతులని మంత్రి నిరంజన్ రెడ్డి లాంటి నాయకుడు వనపర్తికి ఎమ్మెల్యే గా ఉండడం వల్లే అభివృద్ధి ఇంత వేగంగా జరుగుతుందని ఆమె అన్నారు. రాష్ట్రంలో 1,153 జూనియర్ గురుకుల కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని బీసీ మహిళా అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలను ఇక్కడ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విసయమని ఆమె మంత్రి నిరంజన్ రెడ్డి కృషిని కొనియాడారు. విదేశాలకు విద్యనభ్యసించేందుకు వెళ్లే విద్యార్థులకు రూ.20లక్షల ఓవర్‌సీస్ స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుందని, 3వేల500 కోట్లతో మన ఊరు మన బడి కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. నీళ్లు తెచ్చిన నిరంజన్ రెడ్డికి నీళ్ల నిరంజన్ రెడ్డి వనపర్తి ప్రజలు నామకరణం చేశారని ఇన్ని విద్యాసంస్థలు తెచ్చినందుకు నిరంజన్ రెడ్డి కి మరో పేరు పెట్టాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాన విద్యార్థులు హైదరాబాద్ లో ఉండి విద్యనభ్యసిస్తున్నారని వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్దమొత్తంలో అన్ని కళాశాలలు మంజూరు చేయించడం పై హైదరాబాద్ విద్యార్థులు సైతం వనపర్తి వైపు చూస్తున్నారని మంత్రి తెలిపారు. అంతకంటే ముందు మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంల సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోటి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి సాగును పండగ చేసామని అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కోర్సులు ఉండాలన్న లక్ష్యంతోనే బీఎస్‌ఈ మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయించినట్లు మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ లో వనపర్తి వాసులు ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిర పడాలన్నదే తన లక్ష్యమని త్వరలోనే గ్రూప్స్, ఐఎఎస్ కోచింగ్ సెంటర్ లను ఏర్పాటు చేసేందుకు కృసి చేస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ దేశంలోనే తొలి మహిళా అగ్రికల్చర్ డిగ్రీ కలాశాలను వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని మంత్రి కొనియాడారు. 7 దశాబ్దాల స్వాతంత్ర్య భారతదేశంలో 60% ఉన్న బీసీలను గత ప్రభుత్వాలు విద్యకు దూరం చేశాయని ఆయన మండిపడ్డారు. చదువులో బీసీ లు ఎన్నడు వెనకబడలేదని వెనకబడే విధంగా గత ప్రభుత్వాలు తమ నిర్లక్ష్యన్ని ప్రదర్శించాయని అన్నారు. చదువు అందుబాటులో లేకపోవడం వల్లే కుల వృత్తుల్లో బీసీ లు ఉపాధి వెత్తుకున్నారని అన్నారు. తెలంగాణ రాక ముందు కేవలం 19 బీసీ గురుకులాలు మాత్రమే





సమావేశానికి హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు



మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నతా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మాట్లాడుతున్న పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

- మిగతా3లో..

## ప్రజల రక్షణ బాధ్యతే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్

**గద్వాలటౌన్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** ప్రజల రక్షణ, భద్రతే ప్రథమ లక్ష్యంగా ప్రజాసేవకు పోలీస్‌శాఖ నిరంతరం పని చేస్తుందని, బాదితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించి తగుచర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జె.రంజన్ రతన్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధప్రాంతాల నుం డి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 9ఆర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఆయా ఫిర్యాదులకు సంబంధించి పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి, అమాయక ప్రజలను చీటింగ్ చేసే వారిపై, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని, కుటుంబసభ్యులు, భార్యాభర్తల మధ్య కుటుంబ సమస్యలను సునితమైనవిగా భావించి ప్రతి శనివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీకార్యాలయ ఆవరణలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు పంపి అవగాహన కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీస్ స్టేషన్‌లలో స్వీకరించబడవు అనే విషయాన్ని ఫిర్యాదు దారులు గ్రహించాలని వాటిని కోర్టులలో పరిష్కరించుకోవాలని అన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

## సర్వ మతాలకు నిలయం మహబూబ్‌నగర్..!

### తెలంగాణలో అన్ని పండగలకు పేదలకు దుస్తులు, భోజనం పంపిణీ : రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అన్ని మతాల పండగలకు పేద ప్రజలకు దుస్తుల పంపిణీతో పాటు, వారికి ఒకపూజ భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబిసి చర్చి ఆవరణలో క్రిస్టమస్ సందర్భంగా పేద క్రిస్టియన్లకు దుస్తులను పంపిణీ చేశారు. అంతేకాక వారితోపాటు సహపంక్తి భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా సర్వ మతాలకు నిలయమని, గంగా జమున, తహజీబ్‌లు అందరు కలిసి మెలిసి ఉన్నారని అన్నారు. ఏ పండగ వచ్చినా పేద ప్రజలను గుర్తించి వారికి బట్టలతో పాటు, భోజనం పెట్టడం ఆనవాయితీగా వస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ల కింద ఇస్తున్న మొత్తంతో పేద ప్రజలు మూడు పూటలా కడుపునిండా అన్నం తింటున్నారని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం పాత కలెక్టరేట్ స్థానంలో నూతన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అన్ని మతస్తుల వారు జిల్లాలో స్వేచ్ఛగా, సమానత్వంగా బ్రతికేలా వారి వారి దేవుళ్లను కొలిచే విధంగా మహబూబ్‌నగర్‌లో అవకాశాలను కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, దీనివల్ల జిల్లాలో అభివృద్ధితో పాటు, వ్యక్తిగతంగా వారి భూముల, ఆస్తుల విలువలు కూడా పెరుగుతాయని అన్నారు. పేద ప్రజలకు తాము ఎప్పుడు అండ దండగా ఉంటామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ వరప్రసాద్, ఇంఛార్జి ఆర్డీఓ ప్రేమ్‌రాజ్, తహసిల్దార్ పార్థసారథి, కౌన్సిలర్ రాణి, చర్చి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి



భోజనం వడిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి




కేక్ కట్‌చేస్తున్న మంత్రి తదితరులు

## 36 గ్రామాలకు కొత్త గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు...

### - ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్19, ప్రభాతవార్త:** గత మూడు నెలల క్రితం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పలుగ్రామాలకు కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కోరడంతో... నియోజకవర్గంలోని 36 గ్రామాలకు కొత్త గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ మండలంలోని ఆవురాశిపల్లి, శ్రీపురం, పెద్దాపూర్, మల్కాపూర్, బిజినపల్లి మండలంలోని గుడ్లనర్వ, కార్కొండ, మమ్మయిపల్లి, వెల్గొండ, రాంరెడ్డిపల్లి, మహాదేవునిపేట్, చిన్న పీర్‌తాండ, కీమ్యతాండ, పెద్ద తాండ, మిట్యతాండ, తాడూర్ మండలంలోని నాగదేవ్‌పల్లి, సిర్సవాడ, యాదిరెడ్డిపల్లి, ఏట్టిధర్‌పల్లి, యంగంపల్లి, యత్మాతపూర్, తెల్కపల్లి మండలంలోని గడ్డంపల్లి, గౌరెడ్డిపల్లి, కమ్మరెడ్డిపల్లి, జంగమొనిపల్లి, కార్వంగ, రాకొండ, తిమ్మాజిపేట మండలంలోని బుద్ధసముద్రం, గొరిట, కొడుపర్తి, మరేపల్లి, చంద్రాయన్‌పల్లి తాండ, హేమ్లనాయక్‌తాండ, లక్ష్మణ్ నాయక్ తాండ, తుమ్మలకుంట తాండ గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. అడిగిన వెంటనే భవనాలు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించిసకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.



## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల), డిసెంబరు 19 ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు, తహసిల్దార్‌లను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాలనుండి ఫిర్యాదుదారులు 58 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై 48 దరఖాస్తులు, పెన్షన్లు 10, ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసిల్దార్‌లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రతి మండలంలో గ్రామాల వారిగా ఎన్నికలకు సంబంధించి ఓటరు ఐడికి ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా 100 శాతం చేయాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. ఫార్మ్ 6,7,8లకు సంబంధించి పెండింగ్ ఉన్నవాటిని పర్సనల్‌గా చెక్‌చేసి బిఎల్ఓలకు పంపించాలని సూచించారు. ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పూర్తిచేసి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా క్షుణ్ణంగా స్క్రూట్నీ జరపాలన్నారు. ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు రోజువారిగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి మీ లాగిన్‌లో పెండింగ్ ఉన్న వాటిని పూర్తిచేసి పంపించాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. చెక్ లిస్టును రూపొందించుకుని బిఎల్ఓలచే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఫామ్స్ అన్నికూడా పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలని తహసిల్దార్‌లను ఆదేవించారు. చెక్ లిస్టును రూపొందించుకుని బిఎల్ఓలచే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఫామ్స్ అన్ని కూడా పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. మండల స్థాయిలో సూపర్ చెకింగ్ ఫాంలను 10 శాతం పర్సనల్‌గా వెరిఫై చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, ఈనెల 22 వరకు పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో చదివే ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు నాలుగు వేల మంది ఉన్నారని, వారి స్కాలర్‌షిప్ మంజూరు కోసం కులం, ఆదాయం సర్టిఫికెట్లు అన్ని కూడా ఆలస్యం చేయకుండా త్వరగా జారీచేసేందుకు చర్యలు తీసుకోవాలని కులం, ఆదాయం సర్టిఫికెట్‌ల కొరకు మీ సేవకు చెల్లించే రుసుము జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచే చెల్లించబడుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఉన్న ఎస్సీ విద్యార్థుల డిటైల్స్ అన్ని ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు తెప్పించుకుని సెంటర్‌లో ఇస్తే సర్టిఫికెట్లు జారీ చేయుటకు వీలుగా ఉంటుందని డీఈఓను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఏఒ యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

## అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్



పనులను పరిశీలిస్తున్న గ్రంథాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్


**దేవరకద్ర, డిసెంబరు 19 ప్రభాతవార్త:** జిల్లాలో పెరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న వివిద అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్ పరిశీలించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశానుసారం అయన ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్‌తో పాటు ఆశా శాఖల అధికాలనతో కలసి దేవస్థానం వద్ద తేరుమైదానంలో 18 విశ్రాంతి గదుల వసతి సముదాయం నిర్మాణ పసులను ఆయన పరిశీలించారు. అలాగే దిగువ కొండ వద్ద నున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్థానం వద్ద ఏసి కళ్యాణ మండపం నిర్మాణపనులను కూడ ఆయన పరిశీలించారు. అలాగే ప్రస్తుత ప్రధాన రహదారి పక్కనున్న కమాన్‌గేట్ నుండి మద్య కమాన్ వరకు 4లైన్ల సెంటర్ లైటింగ్‌తో కూడిన రోడ్డు విస్తీర్ణం పనులను రాజేశ్వర్‌గౌడ్ పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం పనులు, శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి అలయం వద్ద ర్యాంపు, మెట్ల నిర్మాణపనులను కూడ ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయా శాఖల అధికారులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. వచ్చే స్వామివారి బ్రహ్మోత్సవాల వరకు ఈ పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కు మార్, మార్కెట్ చైర్మెన్ అంజనేయులు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ నరేందర్‌రెడ్డి, డిఈ విష్ణు, ఏఈ సత్యకృష్ణ, దేవాదాయ శాఖ ఎస్ఈ మల్లికార్జున్‌రెడ్డి, డిఈ శర్మ, ఏఈ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంతువులకు ఎలాంటి హాని కలిగించవద్దు

**ప్రతి ఒక్కరూ జంతువుల పట్ల భూతదయ కలిగి ఉండాలి**
**జంతువుల పట్ల క్రూరత్వాన్ని ప్రదర్శించవద్దు**
**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 19 ప్రభాతవార్త :** గ్రామాలలో ఉండే కుక్కలు, పందుల వంటి జంతువుల ను అనవసరంగా హింసించవద్దని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. వాటిపట్ల ప్రతి ఒక్కరు భూతదయ కలిగి ఉండాలని ఎక్కడైనా జంతువువల వల్ల హాని ఉంటే వాటిని మహబూబ్‌నగర్‌లోని జంతు సంరక్షణ కేంద్రంలో వదలాలని చెప్పారు. జంతు సంరక్షణపై ప్రత్యేకంగా తహసిల్దార్లు శ్రద్ధ వహించి వారి పరిధిలోని గ్రామాలు, మండలాల్లో వాటికి ఎలాంటి హాని కలగకుండా, ఎంపిడిఓలతో సమావేశమై తక్షణమే ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో జంతువులకు ఎలాంటి హాని కలగకుండా పశు సంవర్ధకశాఖ అధికారి చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కొత్త కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అంతకు ముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఇంకా నూతన కలెక్టరేట్‌కు రాని కార్యాలయాలు తక్షణమే వారి సామాగ్రితో సహా వచ్చేయాలని లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగాణలకు స్థలాలు గుర్తించినప్పటికి తహసిల్దార్, ఎంపిడిఓలు ఇద్దరి నివేదికలు ఒకేలా ఉండేలా చర్చించుకుని తయారు చేయాలని చెప్పారు. భూములకు సంబంధించిన సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున తహసిల్దార్‌లు భూసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటిని ఎప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఇంఛార్జి ఆర్డీఓ ప్రేమ్‌రాజ్, డిఆర్‌డిఓ యాదయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్





వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన తహసిల్దార్లు

## అర్హులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి...

**వంగూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** వంగూరు మండలంలో ఉన్న అర్హులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, వాటిని నిర్మించేందుకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల స్థలాలు ఉంటే నిర్మాణం కోసం రూ.3లక్షలు అందించాలని వంగూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డీటీ భిష్వానాయక్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 గ్రామ పంచాయతీల్లోని దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం వర్తింపజేయాలని, వితంతవు, వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలని వారు కోరారు. ధరణిలో ఉన్న సమస్యల వల్ల రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యలను సవరించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలస్వామి, నాయకులు వెంకటయ్య, జానయ్య, నారాయణ, తదితరులు ఉన్నారు.



## ఈనెల 28న రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ..

**మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్**

**శ్రీరంగాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ఈనెల 28న 10వ విడత రైతు బంధు డబ్బులు విడుదల పై మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగానే ఈ యాసంగి పంట కాలానికి అందించే పంట పెట్టుబడి 10వ విడుత రైతుబంధు డబ్బులు ఈనెల 28 నుండి రైతుల ఖాతాలో జమకానున్న నేపథ్యంలో శుభవార్త అందించడం పట్ల సీఎం కేసీఆర్, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. రైతుబంధు పథకం రైతులకు గొప్ప వరం లాంటిదనీ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు అనేక విధాలుగా సహాయం చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేస్తున్నామని అన్నారు. రైతులను కడుపులో పెట్టుకుంటూ చూసుకుంటున్న సీఎం కేసీఆర్ కు రైతులు ఎల్లవేళలా రుణపడి ఉంటారని, ప్రతి సంవత్సరం రెండు సీజన్లు కలిపి ఎకరాకు రూ.10వేల పెట్టుబడి సహాయం అందిచడం గొప్ప విషయమని, ప్రతి సంవత్సరం ఖరీఫ్, యాసంగికి రైతుబంధు డబ్బులు రావడంతో రైతులకు పెట్టుబడి కోసం ఇతరుల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పిందని రైతుల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్లడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు గువ్వల అభినందన...

**అచ్చంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 2022 పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం అభినందించారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలో జరిగిన కరాటే పోటీల్లో అచ్చంపేటకు చెందిన కరాటే మాస్టర్ రాజునాయక్ వద్ద శిక్షణ పొందుతున్న వరుణ్ చౌహాన్, సోమేష్ చౌహాన్‌లు గోల్డ్‌మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన కరాటే విద్యార్థులను సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభినందించడంతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## బస్వాయపల్లివాసి కంటి అవయవాలు దానం

**దేవరకద్ర, డిసెంబరు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాయపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కంటి అవయవాలను సోమవారం దానం చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దేవరకద్ర మండలం బస్వాయపల్లి గ్రామానికి చెందిన ఎద్దుల బీరప్ప గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాడు. అయితే బీరప్పను చికిత్సనిమిత్తం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో బీరప్ప మతిచెందాడు. అయితే మృతుడి భార్య మల్లమ్మ తన పెద్దమనసుతో మృతి చెందిన తన భర్త బీరప్ప కంటి అవయవాలు దానం చేయడానికి ముందుకు వచ్చింది. దీంతో బీరప్ప కంటి అవయవాలను ఎల్‌వీప్రసాద్ ఆసుపత్రి వైధ్యులు ఆపుపత్రికి వచ్చి తీసుకెళ్ళారు. దీంతో కంటి అవయవాలు దానం చేయడానికి ముందుకు వచ్చిన బీరప్ప భార్య మల్లమ్మను గ్రామస్థులు ఆసుపత్రి వద్దకు వచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష.కురువ శ్రీశైలం,మల్లికార్జున్,వెంకటేశ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**వనపర్తి టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని కల్వరి చర్చి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గాంధీనగర్ లోని హెల్త్ సెంటర్ ఆవరణలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈనెల 25వ తేదీ యేసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పండగ సందర్భాన్ని పురస్కరించుకొని చర్చి సంఘ పెద్దలు కార్యదర్శి గంధం ప్రసాద్ సభాధ్యక్షత వహించగా దైవ సేవకులు, సంఘ కాపరి స్టీవెన్ ప్రకాష్ క్రిస్మస్ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమానికి దళిత అభివృద్ధి సంఘం అధ్యక్షులు ద్వారపోగు రవిప్రసాద్, కమిటీ తరుపున చౌన్ చర్చి సంఘ కాపరి స్టీవెన్ ప్రకాష్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం సంఘ కాపరి స్టీవెన్ ప్రకాష్ క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కల్వరి టౌన్ చర్చి ఉపాధ్యక్షులు కె.కేశవులు, గంధం బాలగోవిందు, దళిత అభివృద్ధి సంఘం నాయకులు ప్రాధన కార్యదర్శి చిరంజీవి, ద్వారపోగు రవికుమార్, డి.నారాయణ, ఇందిరా కాలనీ రవికుమార్, డి.విజయ్ బాబు, డి.మహేష్, గంధం పరంజ్యోతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ద్వారపోగు వెంకటేష్ కాంగ్రెస్, గంధం మదన్ సీపీఎం, గంధం హనుమంతు, కాలనీ పెద్దలు ద్వారపోగు జాన్, గంధం గోకరయ్య, తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర, డిసెంబరు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 51 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2333 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1702 ధర పలికింది.అలాగే 14 కింటాళ్ళ ఆమ దాలరు రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆ ముదాలకు అత్యదికంగా రూ.6449 ధర పలికింది.అతితక్కువగా రూ.6349 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## సక్రియ బూతులు, స్వసక్తి మండల్ ఏర్పాటు చేయాలి..

**వనపర్తి టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బీజేపీ పధాధికారుల సమావేశం వనపర్తి జిల్లా అధ్యక్షులు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ప్రదీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా పదాధికారులతో మండల అధ్యక్షులతో, ఉపాధ్యక్షులతో, ప్రధాన కార్యదర్శులతో, మోర్చ అధ్యక్షతు లతో సంస్థ గత విషయాలపై సక్రియ భూ తులు, స్వసక్తి మండల్ చేయాలని మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరి గింది. ఎన్నికలు చాలా దగ్గరలో ఉన్నాయి కాబట్టి మనం బూతులను 1+20+1(22మంది) తో బూతు కమిటీలుగా చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఎస్.వెంకట్ రెడ్డి, అశ్వధామ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నారాయణ, కె.మాధవ రెడ్డి, రామన్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వివిధ మోర్చల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# మహబూబ్‌నగర్‌కు ఫిజియోథెరపి కళాశాల..!

**జిల్లాలో ప్రతినెల ఒక కొత్త అభివృద్ధి కార్యక్రమం : రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 19 ప్రభాతవార్త :** జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రతినెల ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లాలో కొత్తగా ఫిజియోథెరపి కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆంధ్ర మహిళా సభ సహకారంతో జిల్లాలో ఫిజియోథెరపి కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఫిజియోథెరపి కళాశాల ఏర్పాటు విషయమై సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో పదివేల కోట్ల రూపాయల పెట్టుబడితో 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అమరరాజా బ్యాటరీ కంపెనీతో ఐటి కారిడార్‌లో బ్యాటరీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఈనెల 14న రాష్ట్ర ప్రభుత్వం మన్యంకొండ అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తూ జిఓ జారీ చేసిందని తెలిపారు. దీంతోపాటు టూరిజం హోటల్ ఏర్పాటు కూడా త్వరలోనే జిఓ రానుందని, పాత కలెక్టరేట్ స్థానంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నామని,జనవరి 2న నర్సింగ్ కళాశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గతంలోకేవలం రెండు సాధారణ కళాశాలలు మాత్రం ఉండేవని, ఇప్పుడు 12 డిగ్రీ కళాశాలలు, 3 మైనార్టీ కళాశాలలు, బిసి రెసిడెన్షియల్ కళాశాలతో పాటు, మెడికల్ కళాశాల వచ్చిందని, నర్సింగ్ కళాశాల కూడా ప్రారంభమవుతుందని తెలిపారు. ఫిజియోథెరపి దేశంలోనే కాక, విదేశాలలో కూడా మంచి డిమాండ్ ఉందని, జిల్లాలో ఆంధ్ర మహిళా సభ ద్వారా ఫిజియోథెరపి కళాశాల ఏర్పాటు చేస్తున్నందుకు ఆయన సంఘ సేవకులు, మాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవిఆర్ కృష్ణరావుకు, అదేవిధంగా జనరల్ సెక్రెటరీ లక్ష్మి సుందరికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వి.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్ర మహిళా సభ తరపున మహబూబ్‌నగర్ జిల్లాలో ఫిజియోథెరపి కళాశాల ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖమంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక మహబూబ్‌నగర్ జిల్లాలో ఫిజియోథెరపి కళాశాల ఏర్పాటుకు అడిగిన వెంటనే ఎన్ఓసి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. జనవరి నుండి మొదటి విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయని, మొదటిబ్యాచ్‌లో 50 మంది, 4 సంవత్సరాలకు కలిపి 200 మంది విద్యార్థులు ఫిజియోథెరపి కళాశాలలో విద్యను అభ్యసించవచ్చని అని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి దగ్గర ఉన్న ఎంఎంఎస్ భవనంలో మీ కళాశాలను ప్రారంభిస్తామని అనంతరం భవన నిర్మాణం జరిగిన తర్వాత అక్కడ కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఫిజియోథెరపి ద్వారా లైఫ్‌స్టైల్ డీసీజెస్‌ను బాగు చేయవచ్చని, ఆంధ్ర మహిళల సభ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పని చేస్తుందని, సమాజానికి సేవ చేయాలన్న ఉద్దేశంతోనే ఏఎంఎస్ తరపున ఫిజియోథెరపి కాలేజీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# కెసిఆర్ పీఎం కావాలని జోగులాంబ అమ్మవారికి మంత్రి మల్లారెడ్డి మొక్కు

**జోగులాంబ ఆలయంలో పూజలు చేసిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి**

**ఇటిక్యాల, డిసెంబరు 19 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధానమంత్రి కావాలని జోగులాంబ అమ్మవారిని మొక్కుకున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి మల్లారెడ్డి రావడంతో సోమవారం జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకునేందుకు ఆలయానికి స్థానిక అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంతో కలిసి ఆలయానికి చేరుకోగా ఆలయ ఈఓ పురెందర్‌కుమార్, ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, అర్చకులు మంత్రి మల్లారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాన మంత్రి కావాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ చాలా రోజులుగా అమ్మవారిని దర్శించుకోవాలని కోరుకుంటున్నానని ఆ కోరిక ఇప్పుడు తీరడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ తరహాలో భారతదేశంలో కెసిఆర్ పాలన ప్రజలకు అవసరమని రాష్ట్ర ప్రజలు ఎలాంటి కష్టాలు లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే అబ్రహాంను అమ్మవారు శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంత్రి అలంపూర్ జోగులాంబ ఆలయ రాకతో ఎమ్మెల్యే అబ్రహాం, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.


అలంపూర్ జోగులాంబ ఆలయ సన్నిధిలో పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి


అమ్మవారి ఆలయంలో మంత్రి మల్లారెడ్డిని శేషవస్త్రాలతో సత్కరించిన అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించిన ఆలయ అధికారులు

### తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో

# పోటీ పడాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం..!

మొదటి పేజీ తరువాయి భాగం...

ఉండేవని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 1030 గురుకుల పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఈ ప్రాంతం ఆస్థి అని వారిని చదివిస్తే ఉన్నత రంగాల్లో స్థిరపడతారన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. ఆస్థులను అమ్ముకొని పిల్లలను చదివించే తల్లిదండ్రులకు కేసీఆర్ ఆ బాధను తప్పించారని అన్నారు. భవిష్యత్తులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని కొత్త కోర్సులను డిగ్రీ కళాశాలల్లో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎంపీ పి. రాములు మాట్లాడుతూ త్వరలోనే వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల కు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయించేందుకు కృసి చేస్తానని అన్ని రకాల విద్యా సంస్థలు వనపర్తిలో ఏర్పాటు చేయడం శుభపరిణాయం అని అన్నారు. భవిష్యత్ లో ఇతర ప్రాంతాలకు వనపర్తి ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయించంద్, జడ్పీ చైర్మెన్ లోకానాథ్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతు, బీసీ గురుకులాల కార్యదర్శి మల్లయ్య భట్టు, రిజిస్టర్ సుదీర్ కుమార్, జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, మార్కెట్ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.


జెఎన్‌టియు, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల వసతి గృహానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్

# ఆయిల్‌పామ్ సాగుపంటల గురించి అవగాహన

**కోయిల్‌కొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న రైతువేదికలో ఆయిల్ పాం సాగు పంటల దిగుబడి గురించి ప్రభుత్వం ఇచ్చే రాయితీ గురించి ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సాయిబాబా మాట్లాడుతూ డ్రిప్ సిస్టంకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం చిన్న,సన్నకారు రైతులకు 90 శాతం పెద్ద రైతులకు 80శాతం రాయితీ వెసులుబాటు కల్పిస్తుందని తెలిపారు. నాలుగు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఎకరాకు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పారుపల్లి కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి రాంపాల్, ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి శివలీల, ఆయిల్ ఫ్రీ యూనిట్ కంపెనీ జిల్లా మేనేజర్ ప్రమోద్ పాల్గొన్నారు.




## నూతన ట్రాక్టర్‌కు పూజ నిర్వహించి ప్రారంభించిన గొంగల్ల రంజిత్‌కుమార్

**గద్వాలటౌన్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** పెంచికలపాడు ఆంజనేయులు నూతన ట్రాక్టర్‌కు షో రూంలో పూజ నిర్వహించి, ప్రారంభించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగల్ల రంజిత్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, వామన్‌పల్లి రంగస్వామి,అంజి,రాముడు, జమ్మన, దేవన్న, భీమన్న, శ్రీను,వాయిదు, అల్లిసాబ్, ఎలుకరాముడు, మెకానిక్ నాగప్ప పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు రాములు మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు కదారి శ్రీనివాసులు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటయ్య, మల్లన్న, కొప్పు వెంకటయ్య, రవి, రామస్వామితో పాటు తదితరులు ఉన్నారు.



## ట్రాఫిక్ నియమాలపై అవగాహన

**ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్**



**గద్వాల టౌన్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలనే ఉద్దేశంతో గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్ పెక్టర్ విజయ భాస్కర్ తన సిబ్బంది ఆధ్వ ర్యంలో సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని తహసి ల్దార్ కార్యాలయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సక్రమంగా ప్రతి ఒక్కరు లైసెన్స్‌ను కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,ఫోర్ వీలర్స్ సీట్ బెల్టును వేసుకుని డ్రైవింగ్ చేయాలని, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల నంబర్ ప్లేట్‌ను ట్యాంపరింగ్ చేయవద్దని, రాంగ్ రూట్‌లో వెళితే ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే ఈ చలాన్ ద్వారా జరిమానాలు వేయడం జరుగుతుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివకుమార్, బలరాం పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత

## సామాజిక బాధ్యత

**కోనేరు సంస్థ కో ఆర్డినేటర్ హుస్సేన్**



**లింగాల, డిసెంబరు 19 ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రజలు తమ సామాజిక బాధ్యతగా స్వీకరించి పారిశుధ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోనేరు సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ హుస్సేన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని శాయిన్‌పేట గ్రామంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు సంస్థ కో ఆర్డినేటర్ హుస్సేన్ మాట్లాడుతూ మండలంలో ప్రతినెల, ప్రతి గ్రామంలో కోనేటి సంస్థ ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు శ్రమదాన కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికను రూపొందించుకున్నామని తెలిపారు. శాయిన్‌పేట గ్రామంలో పాఠశాల ఆవరణలో, అంగన్‌వాడి కేంద్రాల పరిసర ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, పురవీధుల గుండా బ్లీచింగ్ పౌడర్‌ను వేశారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు శ్రమదానం కార్యక్రమాలలో స్వచ్చందంగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో కోనేరు సంస్థ సిబ్బంది ఇస్మాయిల్, పెద్దులు, సురేష్‌గౌడ్, చంద్రశేఖర్,మహిళా సంఘాల సభ్యులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ: ఇద్దరు వ్యక్తులు మృతి


మృతి చెందిన శ్రీనివాసులు, కాశన్న

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన సోమవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటిలోని ఊయ్యాల వాడలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు బిజినేపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన చిరుజంగం శ్రీనివాసులు (42) తన పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై నాగర్‌కర్నూల్‌కు వెళ్తుండగా, మంగనూర్ గ్రామానికి చెందిన కారుకొండ కాశన్న (35) తన పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఊయ్యల వాడ సమీపంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు, కాశన్నలు తీవ్రంగా గాయ పడి సంఘటన స్థలంలోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చెట్టుకు ఢీకొన్న ట్రాక్టర్: డ్రైవర్ మృతి


మృతి చెందిన చందు

**కల్వకుర్తి, డిసెంబర్19,ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామ శివా రులో లోకేశ్వర్‌రెడ్డి మామిడి తోటలో తెల్కపల్లి మండలం రాకొండ గ్రామానికి చెందిన బిజ్జ చందు ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న చందుకు చాతీ భాగంలో బలమైన గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు. చందు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చందు తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## మాజీ కల్వకుర్తి ఎంపీటీసీ కనుక రాం పర్వతాలుకు ఘన సన్మానం


రాం పర్వతాలును సన్మానిస్తున్న నాయకులు

**కల్వకుర్తి, డిసెంబర్19, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ సుభాష్‌నగర్ కాలనీలోని గచ్చుబావి వద్ద ఉన్న పోచమ్మ దేవాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సప్లై నిధుల్లో నుంచి రూ.50లక్షలు ఎస్సీ కమిటీ హాల్ కొరకు మంజూరయ్యాయని, గత ఐదు సంవత్సరాల నుంచి ఈ నిధుల కొరకు ఎంతో శ్రమించి రాష్ట్ర ప్రభుత్వ సహయంతో రూ.50లక్షలు మంజూరు చేయించిన సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ కల్వకుర్తి ఎంపీటీసీ కనుక రాం పర్వతాలును తెలంగాణ మాల మహనాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షులు ఎనుగొండ నరేందర్, మహిళా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు గణేష్, బాలరాజు, నాగరాజు, రావుల చెన్నకేశవులు, రామస్వామి, కనుక భారతి, ఝాన్సీ, నవ్యశ్రీ, మంగ తదితరులు ఉన్నారు.

## పిచ్చి చెట్లను తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



**కల్వకుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఝాన్సీ లక్ష్మిభాయి రోడ్డులో ఇండ్ల మధ్యలో ఉన్న పిచ్చి మొక్కుల తొలగింపు చర్యలను సోమవారం మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలో వివిధ కాలనీల్లో ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లను, ప్లాట్ల యజమానులు తొలగించుకోవాలన్నారు. ఖాళీ ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరగడంతో ఆయా కాలనీల్లో ఉన్న ఇళ్లలోకి పురుగు, కీటకాలు వస్తూ నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఖాళీ స్థలాలు ఉన్న ప్రతి ఒక్కరు తమ ప్లాట్లను శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాబా, మొయిన్, అంజియాదవ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రానికి చెంది న అల్లె శ్రీశైలం (48) అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మరణించారు. ఈ విషయాన్ని టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు బచ్చిరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ తిరుపతయ్య, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరహరి,వనపర్తి సత్తయ్య, కో ఆప్షన్ అల్తాఫ్‌బేగ్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులురాచమల్ల యాదగిరి, మాజీఎఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, కర్నెకోట వెంకట్రావు, కొంగళ్ల శ్రీనివాస్, కాడల ఆంజనేయులు, పాలకొండ మణికంఠ,అల్లెయాదగిరి,అల్లెరాజు,యువసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గండీడ్ మండల ఆరెకటిక సంఘ సమావేశం

**గండీడ్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని నంచర్లగేట్‌లో సోమవారం మండల ఆరెకటిక సంఘం సమావేశం మండల అధ్యక్షులు ఈరాకారి వెంకటేష్, శంకర్‌జీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఈరకారి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరెకటికలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మా కుల వృత్తినివేరు కులస్తులు చేస్తూ మాకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జెవిరాజీ, జె.నాగరాజు, వెంకటేష్,రాజు, మహేందర్,యాదోజీ, నరేందర్, పాండు, ఎల్లోజీ, లాలు, రాజు, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కొనసాగిస్తాం అష్ఫాఖుల్లా ఖాన్ ఆశయాలు

● ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్


అష్ఫాఖుల్లాన్‌ఖాన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,డిసెంబర్19 ప్రభాతవార్త:** అష్ఫాఖుల్లాఖాన్ 95వ వర్థంతిని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మునిరొద్దీన్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ మాట్లాబడుతూ దేశ స్వతంత్ర్యం కోసం అనేకమంది యువ కిశోరాలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పెరాడారని అన్నారు. వారిలో అష్ఫాఖుల్లాన్‌ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ముఖ్యులు అని వయసుకు మించిన పరిణతితో దేశం కోసం ఉరితాడును ముద్దాడి నూరేళ్ల ఖ్యాతిని అర్జించారు. అష్ఫాఖుల్లాన్‌ఖాన్, రాంప్రసాద్ బిస్మల్ భిన్న సామాజిక జీవన నేపథ్యాల నుండి వచ్చినా వీరు గొప్ప స్నేహితులయ్యారని అన్నారు. చిన్న వయస్సులోనే పదునైన కవిత్వం రాశారని గుర్తు చేశారు. సామ్రాజవాద భావజాలాన్ని తుత్తునియాలు చేశారని అన్నారు. మాతృదేశ స్వతంత్ర ఉద్యమంలో వీరి పాత్ర ఎలలేనిది అని దేశ స్వతంత్రం కోసం ప్రణ త్యాగానికి ఏనాడో సిద్ధపడ్డ ఇద్దరు ప్రాణ మిత్రులు మాతృదేశ విముక్తి కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్నందుకు గర్వపడుతున్నామని వారు ప్రకటించారని అన్నారు. వీరిద్దరూ వేర్వేరు జిల్లాలో ఒకే రోజు ఉరి తీయబడ్డారని అన్నారు. భూ ప్రపంచం ఉన్నతవరకు దేశం పట్ల బాద్యతను గుర్తు చేస్తూ అష్ఫాఖుల్లాన్ ఖాన్, బిస్మిల్ త్యాగం, స్నేహం సజీవంగా ఉంటాయని అన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత చాటుతూ మతోన్మాదులకు సవాల్ విరుస్తూనే ఉంటుందని అన్నారు. కానీ నేటి యువతరాన్ని మతోన్మాద బీజేపీ పక్కదారి పట్టించి మతం పేరుతో కలిసిమెలసి ఉన్న వారి మధ్య గొడవలు పెట్టి రాజీకయ సౌలభ్యం పొందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల, శివవర్మ, రాజశేఖర్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


మిషన్ భగీరథ కార్మికుల సమస్యల సమ్మెలో సంఘీభావం తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

**కల్వకుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ కార్మికుల సమ్మె కల్వకుర్తిలో 4వ రోజు కొనసాగుతుంది. 4వ రోజు సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు అంజయ్య, బీఎస్పీ తాలూకా ఇన్‌చార్జి శ్రీనివాస్ యాదవ్‌లు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మెగా కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులను నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వకుండా మెగా కంపెనీ నిలువు దోపిడికి గురి చేస్తుందన్నారు. మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నేరవేర్చాలని తలపెట్టిన దీక్షలోపాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఎవ్వరు అధైర్యపడవద్దని, మీ తరుపున కొట్లడానికి మేము సిద్ధంగా ఉన్నామని, అచలపక్ష నాయకులు మీ పక్షాన పోరాడుతుందన్నారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆందోళన తీవ్ర చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అచలపక్షం నాయకులు మల్లేష్, ఆంజనేయులు,రాజేందర్, సదానందం,గోపాల్, బొల్లెజగన్,కార్మికులు రాముడు,శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్,గోపాల్, కుమార్, నవీన్, కుమార్, అంజి, అక్రమ్, రమణమ్మ, ఆలెమ్మ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతకు ఇన్నోవేషన్ చాలెంజ్ మార్గదర్శకంగా నిలుస్తోంది

● జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి


స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2022 ఐడియా కాంపిటీషన్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ 150 పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్‌పై ఒక్క రోజు ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2022 ఐడియా కాంపిటీషన్ పోస్టర్‌ను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్కూల్ ఇన్నోవేన్ చాలెంజ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆవిష్కరణలు చేసే దిశగా సైన్స్ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల స్థాయినుంచే స్థానిక సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనడానికి విద్యార్థులు ఇదొక చక్కని అవకాశమన్నారు. ఇన్నోవేషన్ చాలెంజ్‌లో పాల్గొన్న విద్యార్థుల పేర్లను నమోదు చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాకుమంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇన్నోవేషన్ ప్రతినిధులుధృవ,వంశీకృష్ణారెడ్డి, ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు,ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు,మోడల్ స్కూల్‌ల సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## క్రైస్తవులకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ● క్రైస్తవుల బట్టల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ● కొత్తపల్లిలో నూతన చర్చి ప్రారంభం


క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**మదనాపురం,డిసెంబర్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఎంబీ గలీలియా చర్చిని ఆదివారం ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు తమ పండుగలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పస్తువులతో ఉండకూడదని భావించి సీఎం కేసీఆర్ బట్టలు పంపిణీ చేస్తున్నారని వెల్లడివచారు. యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రతి యేటా క్రిస్టియన్లు ఎంతో సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకుల సమక్షంలో దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్,జడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్, ఎంపీపీ జన్ను పద్మా వతమ్మ వెంకట్‌నారాయణ, మార్కెట్ చైర్మెన్ శ్రావణ్‌రెడ్డి,టీఆర్ఎస్ మండల అద్యక్షులు బిట్లి యాదగిరి,సర్పంచులు అరుణరమేష్,కురుమూర్తి, శివ శంకర్, జగన్, చంద్రశేఖర్, కురుమూర్తి దేవస్థాన పాలకమండలి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, వాసిరెడ్డి, ఆవుల బాలకృష్ణ, వెంకటయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి,సంఘం చైర్మెన్ జీవరత్నం, ఫీల్డ్ చైర్మెన్‌పాల్, పాస్టర్లుఆదాము, ఆయా గ్రామాల క్రిస్టియన్ సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

- ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం


పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**అచ్చంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పదర మండలంలోని మారెడుగు గ్రామ పంచాయతీ బాండ్‌కు చెందిన బంజారా అదివాసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధిపరుస్తున్న ఘనతసీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడంవిశేషమన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారు బాయ్యన్న, కొండల్, బిక్య, హన్మ, మంగులాల్,శ్రీను,రాంలాల్, రామాంజనేయులు, బాలస్వామి ఉన్నారు.

## సుశీల గోపాలన్ ఆశయాలను కొనసాగిద్దాం!

-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత


ఐద్వా జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్19, ప్రభాతవార్త:** సమాజంలో స్త్రీల హక్కులకై పోరాడిన ఐద్వా తొలి జాతీయ కార్యదర్శిగా పనిచేసిన ఆదర్శ మూర్తి సుశీల గోపాలన్ ఆశయాలను కొనసాగిద్దామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయం ఎదురుగా ఐద్వా జెండా ఎగురవేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కందికొండ గీత మాట్లాడుతూ హింస లైంగిక వేధింపులు లేని సురక్షితమైన సమాజం రావాలని, అలాంటి పరిస్థితులు కల్పించాలన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడుతామని, మహిళలు అంతా ఐక్యమై పోరాడాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తుపాకీ చేత పట్టిన మల్లు స్వరాజ్యం లాంటి ఎందరో అమరవీరుల ఆశయాలతో భవిష్యత్తులో మహిళల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. హక్కుల కోసం అండగా నిలబడతామని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సభ్యులు ఈశ్వరి, రాజేశ్వరి, శశిరేఖ, జరీనా, హసీనా తదితరులు ఉన్నారు.

## బ్రిలియంట్ విద్యార్థుల చేయూత


ఫౌండేషన్ ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్19, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు తమ తల్లిదండ్రుల, సన్నిహితుల ద్వారా సేకరించిన రూ.82,156/- విరాళాలను హైదరాబాద్‌కు చెందిన అభిశ్రీ ఫౌండేషన్‌కు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేకరించిన విరాళాలతో వృద్ధులకు, వికలాంగులకు ట్రైసైకిల్, వినికిడి యంత్రాలు సమకూర్చాలన్నారు. సేకరించిన విరాళాలను విద్యా సంస్థ తరుపు నుంచి సోమవారం విరాళం అందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వేణుధర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ్రమ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి


వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి జూపల్లి, అతని అనుచరులు

**వనపర్తి టౌన్,డిసెంబర్19 ప్రభాతవార్త:** మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో సందడి చేశారు. వనపర్తిలోని ఇందు గార్డెన్స్‌లో జరిగిన కోడేరు మండల జడ్పీటీసీ కొత్త రమాదేవి రామ్మోహన్ రావు ఆహ్వానం మేరకు వారి కుమారుడు ఆదిత్య లక్ష్మణ్ సింజూష వివాహ రిసెప్షన్ లో, కేతెపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య ఆహ్వానం మేరకు పద్మావతి గార్డెన్స్‌లో జరిగిన వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన రాచూరి సహదేవ్ కుమారుడు శ్రీకాంత్‌భార్గవిల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పాన్‌గల్ మండల జడ్పీటీసీ, కొల్లాపూర్ నియోజకవర్గంలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల, ఇతర ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు, జూపల్లి అనుచరులు పాల్గొన్నారు.

## రాంనగర్ తండాలో అగ్ని ప్రమాదం


కాలిపోయిన షాపును పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని రాం నగర్ తాండలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణకాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాండలో నిరుపేద కుటుంబానికి చెందిన బద్రినాయక్ కిరాణం డబ్బా ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో రూ.1లక్షకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపారు. బద్రినాయక్‌కు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## 7 గ్రామ పంచాయితీ భవనాలకు నిధులు మంజూరు


ఎంపీపీ కృష్ణా నాయక్

**ఖిల్లాఘణపురం,డిసెంబర్19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 7 గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు సోమవారం ఎంపీపీ కృష్ణా నాయక్ తెలిపారు. మండల పరిధిలోని దొంతి కుంట తాండ, సోళీపూర్, రోడ్డు మీది తాండ, సూరాయిపల్లి, వెంకటం పల్లి, వెనకి తాండ, ఆముదంబండ తాండాల్లో నూతన గ్రామ పంచాయితీ భవనాల్లో నిర్మించడానికి ప్రతీ గ్రామ పంచాయితీకి రూ.20 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతన గ్రామ పంచాయితీ భవనాలను నిర్మించడానికి నిధులుమంజూరు చేయించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆయా గ్రామాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పాడినతాండాలను గ్రామపంచాయితీలుగా మార్చడమే కాకుండా నూతన గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేయడం పట్ల తాండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రుల సభకు బయలుదేరిన భారీ బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీగా వెళ్తున్నా సోళీపూర్ గ్రామస్తులు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని పెద్ద గూడెంలో నిర్వహించిన మంత్రుల బహిరంగ సభకు సోమవారం సోళీపూర్ గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ టి.బాలీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో కార్యకర్తలు భారీ సంఖ్యలో బహిరంగ సభకు తరలివెళ్లారు. మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు సోళీపూర్ గ్రామస్తులు స్వచ్ఛందంగా మంత్రుల సభకు బయలుదేరారని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలీశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి,గంగుల కమలాకర్,మల్లారెడ్డిల కార్యక్రమాలలో పాల్గొని సభను విజయవంతం చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ దేశంలో ప్రభావం చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండలబీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ కరీమ్ పాష, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలయాలకు హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు

**వనపర్తి టౌన్,డిసెంబర్19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సహదేవ్ ఆహ్వానం మేరకు పద్మావతి శ్రీనివాస్ గార్డెన్ లో జరిగిన శ్రీకాంత్ భార్గవి ల రిసెప్షన్, కోడేర్ మండలం కొత్త రామ్మోహన్ రావు ఆహ్వానం మేరకు వనపర్తి పట్టణంలోని ఇందు గార్డెన్ లో జరిగిన ఆదిత్య లక్ష్మణ్, సింజూష ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వనపర్తి జిల్లా ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడు



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వనపర్తి జిల్లా ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడు పలుస శ్రీనివాస్‌గౌడ్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికి పలు విద్యాసంస్థలను ప్రారంభించేందుకు రాష్ట్ర ఉన్నత విద్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని వనపర్తి జిల్లా ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు జోయఫ్ హుస్సేన్ కలిసారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలలకు సంబందించిన పలు సమస్యలను మంత్రి దృష్టికీ తీసుకెళ్లారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మెన్ సాయిచంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి బాధితులు ఫిర్యాదులను అందించారు. మొత్తం 43 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా మంతటి గ్రామంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సోమవారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో అర్హులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని, రాబోయే రోజుల్లో గ్రామంలో విద్యుత్, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉప్పునుంతల నుంచి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం

**ఉప్పునుంతల, డిసెంబరు 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు కల్వకుర్తి ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. గ్రామీణ ప్రాంతలను కలుపుకుంటూ ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రతిరోజు తెల్లవారుజామున 5 గం.లకు ఉప్పునుంతల నుంచి బయలు దేరుతుందని ఆర్టీసి అధికారులు తెలిపారు. సాయంత్రం సమయంలో హైదారాబాద్ ఎంజిబిఎస్ బస్టాండ్‌లో 5.30 గం.లకు బయలుదేరుతుందని 7.30 గం.లకు కల్వకుర్తి చేరుకుని రాత్రి చింతపల్లి, కంసాన్‌పల్లి మీదుగా ఉప్పునుంతలకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఉప్పునుంతలలో నైట్‌హాల్ట్ చేసి మరుసటిరోజు తెల్లవారుజామున 5 గం.లకు బయలుదేరుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బస్సు సౌకర్యం నిరంతరం నడిచే విధంగా సహకరించాలని కల్వకుర్తి డిపో మేనేజర్ శ్రీకాంత్ కోరారు. ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసి ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని సూచించారు.

## గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాల నిధులు మంజూరుపై హర్షం

**బిజినేపల్లి, డిసెంబరు 19 ప్రభాతవార్త:** మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన 15 గ్రామ పంచాయతీలకు కొత్త భవనాల నిర్మాణాలకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సోమవారం మండల టిఆర్ఎస్ గిరిజన నాయకుడు కృష్ణనాయక్, కిమ్యాతండా సర్పంచ్ అంజినాయక్‌లు తెలిపారు. 2018లో నూతన పంచాయతీలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించి సర్పంచ్‌లను ఎన్నుకున్నప్పటి నుంచి పరిపాలన అంతా అద్దె భవనాలలోనే నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం నూతన పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించుకునేందుకు నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సచివాలయ భవనాల నిర్మాణాలతో గ్రామాలలో అభి వృద్ధి ఉరకలు పెట్టనున్నట్లు హర్షం వ్యక్తం చేశారు.



బిజినేపల్లి మండల బిఆర్ఎస్ నాయకుడు కృష్ణనాయక్

## బుచ్చన్న పార్థీవదేహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే

**మల్దకల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** మల్దకల్ మండల పరిధిలోని విఠలాపురం సింగిల్‌విండో డైరెక్టర్ గ్రామానికి చెందిన తెలుగు బుచ్చన్న అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వాకి స్వగృహానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బుచ్చన్న మృతదేహం వద్ద నివాళులర్పించారు.ఎమ్మెల్యే వెంట ఎంపిపి రాజారెడ్డి, విజయ్, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, సర్పంచ్ పురుషోత్తంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెద్దపీట

**● పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు : జడ్చర్ల ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు డా.సి.లక్ష్మారెడ్డి**

**రాజాపూర్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యవేక్షణలో రైతన్నలకు పెద్దపీట వేస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు డా.సి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఏ ప్రభుత్వాలు కూడ అన్నదాతలను పట్టించుకున్న పాపాన పోలేదని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని విధాలుగా అండగా ఉన్నారని అన్నారు. మున్ముంతు అన్నదాతలకు మరిన్ని విధాలా రాయితీలు కల్పిస్తూ వారికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. అనంతరం నూతన మార్కెట్ కమిటి ఛైర్‌పర్సన్ రజిని జగన్ నాయక్, వైస్ ఛైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్లను ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రజిని జగన్‌నాయక్‌ను పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాలు, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాలానగర్, రాజాపూర్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాలక మండలి సభ్యులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఏఎంసి డైరెక్టర్ అల్లె తిరుపతయ్యను అభినందిస్తున్న బిఆర్ఎస్ యువ నాయకులు అభిమన్యురెడ్డి



ఏఎంసి డైరెక్టర్ దాచని మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తిరుమలాపూర్ మహిపాల్‌రెడ్డి



మార్కెట్ కమిటి ఛైర్‌పర్సన్ రజిని జగన్‌నాయక్‌కు శాలువా, పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ముస్తఫా, లడ్డు

# న్యూట్రిషియన్ కిట్లను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలి

**బిజినేపల్లి, డిసెంబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్ పథకాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని డా. రవికుమార్ నాయక్ అన్నారు. మండలంలోని లట్టుపల్లిలో సోమవారం వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి డా. రవినాయక్ మాట్లాడారు. పోషకాహార లోపం, రక్తహీనత ఎక్కువగా ఉన్నట్లు వివిధ పరిశో ధనల్లో గుర్తించి దీని నివారణ కొరకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు కొత్త పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. గర్భవతులకు దీనిలో హార్లిక్స్, ఖర్జూరాలు, ఐరన్ సిరప్‌లు, ఆవు నెయ్యితో పాటు గా హార్లిక్స్ తాగడానికి పింగాణి కప్పు ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. న్యూట్రిషన్ కిట్టును గర్భవతి మహిళలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌తో పరీక్షించుకున్న సమయంలో మొదటి కిట్టు, తదుపరి వైద్య పరీక్షలు జిల్లా ఆసుపత్రి గైనకాలజిస్టు చేసి రెండవ న్యూట్రిషన్ కిట్‌ను అందజేస్తారని అన్నారు. ప్రతి గర్భవతికి గర్భధారణ సమయంలో రెండుసార్లు అందజేసే న్యూట్రిషన్ కిట్టు విలువ రూ.1800లు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు స్థానిక ఎఎన్ఎం ఆరోగ్య కార్యకర్తల ను సంప్రదించి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిట్టు తీసుకోవాలని డాక్టర్ సూచించారు. కార్య క్రమంలో లట్టుపల్లి సర్పంచ్ జంగం వెంకటయ్య, బిఆర్ఎస్ మండల నాయకుడు గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో కలిసి న్యూట్రిషన్ కిట్టుపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్‌లు

# ఘనంగా ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**మల్దకల్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని నాగర్‌దొడ్డి గ్రామంలో శ్రీబండ భీమాంజనేయస్వామి గరుడస్థంబం, శివాలయ ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ధ్వజ స్తంభానికి, గరుడ స్థంభానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. శ్రీబండ భీమాంజనేయస్మామి గరుడ స్థంభం, శివాలయ ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడాలి, హిందువులు గర్వంగా జీవించాలి, ప్రతి ఊరులో బడి, గుడి ఉండాలన్నారు. దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడంవల్ల శాంతి నెలకొల్పే ఊరులో అందరు కలిసి మెలిసి ఉండాలన్నారు. దైవానుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రజలందరు, రైతులు పాడి పరిశ్రమలతో ఆయరారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు రాజారెడ్డి, విజయ్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రెడ్డి, అజయ్, రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణ, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.




ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

# అపరిచిత వ్యక్తులను నమ్మరాదు

**● జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్సై విజయభాస్కర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట), డిసెంబరు 19 ప్రభాతవార్త :** కృష్ణ మండలంలోని కున్సి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగ వినియోగించడం వల్ల ఏర్పడు అనర్థాలు, రోడ్డుభద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళలపై వేదింపులు, లీడర్‌షిప్ లక్షణాలు, గోల్‌సెట్టింగ్, చదువుపై శ్రద్ధ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని వారు ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోరాదని వారు ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోరాదని ఎవరికైనాఅయిన అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు చిన్నచిన్న కారణాలతో బడిమానేసి పనులకు వెళ్తున్నారని తోటి విద్యార్థులు ఎవరైనా బడి మానేసి పనులకు వెళ్లిన, బాల కార్మికులుగా పనిచేసిన పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశలోబాగా చదువుకోవాలని తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగా లని మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరక ధారుఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు స్కూల్ అయిపోయిన వెంటనే ఇంటికెళ్లిన తర్వాత సెల్‌ఫోన్‌తో ఎక్కువ సమయం గడుపుతున్నారని సెల్ ఫోన్‌ను ఎక్కువగా వినియోగించరాదని వాటివల్ల ఎక్కువగా అనర్థాలు జరుగుతున్నాయని కావున విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగాఉండాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసినా ధైర్యంగా పోలీసులకు తెలపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు, పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930, దయల్ 100కు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్‌బెల్టు ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, మాటలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు ఎఎస్సై శ్రీదేవి, సురెందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్పీ, హాజరైన అధికారులు

# ధ్వజస్థంభం ప్రతిష్టలో పాల్గొన్న మల్దకల్ ఆలయ వ్యవస్థాపక వంశీయులు

**మల్దకల్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నాగర్‌దొడ్డి గ్రామంలో సోమవారం బండ భీమాంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్టలో మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణమాన్య ప్రహ్లాదరావు, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి సత్యారెడ్డి, ప్రముఖ సీడ్స్ ఆర్గనైజర్ రాజశేఖర్‌రెడ్డి, మిర్జాపూర్ రాంచంద్రారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు విక్రమ్ సింహారెడ్డి పిలుపు మేరకు దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. మల్దకల్ మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ విక్రమ్‌సింహారెడ్డికి స్వాగతం పలికి ఘనంగా పూలమాల, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రాక్టర్ షోరూమ్ యజమాని దేవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రహ్లాదరావును సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది